ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.07.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌లు ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారంపై సంయుక్త ప్రకటనను విడుదల చేశారు.
2. ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ఈరోజు ఒడిశాలోని భువనేశ్వర్‌లో పర్యటిస్తున్నారు.
3. అఖిల భారత విద్యార్థి పరిషత్ స్థాపన దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
4. ఐదు T20 మ్యాచ్‌ల పురుషుల క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు బ్రిస్టల్‌లో జరిగే నాలుగో మ్యాచ్ లో భారత జట్టు, ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది.

------------------------------

**AUS- INDIA JOINT DECLARATION(EARLY )**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌లు ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారంపై సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఇది ఇరు దేశాల రక్షణ సంబంధాలలో మార్పును, ప్రాంతీయ భద్రతకు సహకారం అందిస్తుందన్నారు. అలాగే భారత్-ఆస్ట్రేలియా మారిటైమ్ సెక్యూరిటీ కొల్లాబరేషన్ రోడ్‌మ్యాప్' ద్వారా నౌకాదళ సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరు దేశాల నాయకులు అంగీకరించారు. ప్రాంతీయ భద్రతకు సమర్థవంతమైన నౌకాదళ సహకారం అవసరమన్నారు. అనంతరం మోదీ మాట్లాడుతూ... శాంతియుత, స్థిరమైన సంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం నౌకాదళ సహకారమే అత్యంత కీలకమైన అంశమని చెప్పారు.

**BYTE-MODI –MARITIME**

**NSD**

-----------------------

**FUR. REV. PM - AUSTRALIA VISIT**

భారత్-ఆస్ట్రేలియా  మధ్య 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు  , ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ మెల్‌బోర్న్‌లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరంలో మోదీ  ప్రసంగిస్తూ ... ఇరు దేశాల భాగస్వామ్యం సరికొత్త హైటెక్ యుగంలోకి అడుగుపెట్టిందన్నారు. భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం, 2070 నాటికి నెట్-జీరో ఉద్గారాల లక్ష్యాలను పెట్టుకుందని.. ఆస్ట్రేలియా యురేనియం నిల్వలతో ఇరు దేశాలు అణుశక్తి రంగంలో సహకరించుకోవచ్చని మోదీ పిలుపునిచ్చారు.

**S/B PM MODI -ENERGY**

మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలలో పెట్టుబడులకు భారత్ అనువైన వేదిక అని వివరించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ మాట్లాడుతూ, భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని కొనియాడారు. భారత జాతీయ మౌలిక సదుపాయాల నిధి లో ఆస్ట్రేలియన్‌సూపర్ అదనంగా 500 మిలియన్ AUD పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. గిఫ్ట్ సిటీలో ఆస్ట్రేలియా వర్సిటీల ఏర్పాటు, పెర్దమాన్ ప్రాజెక్ట్ వంటి పారిశ్రామిక ఒప్పందాలను ప్రస్తావించారు.

**S/B - AUSTRALIA PM**

**NSD**

-----------------------

**VP-ODISHA**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఒడిశాలోని భువనేశ్వర్‌లో పర్యటిస్తు న్నారు. ఈ పర్యటనలో భాగంగా, భువనేశ్వర్‌లోని ఒడిశా అగ్రికల్చర్ , టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగే మహాసముద్రాలలో స్థిరమైన మత్స్య సంపద వినియోగం కొరకు లెటర్స్ ఆఫ్ అథరైజేషన్ జారీ

చేసే జాతీయ ప్రారంభ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ ఒడిశా డీప్ సీ ఫిషింగ్ మిషన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరిస్తారు. అనంతరం, ఖోర్ధా భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 15వ గ్రాడ్యుయేషన్ వేడుకకు ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

**----------------------**

**PM-INVESTMENT**

మెల్‌బోర్న్ లో ఆస్ట్రేలియన్‌సూపర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పాల్ ష్రోడర్ ఈ ఉదయం ప్రకటించిన 500 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల పెట్టుబడిని భారతదేశం స్వాగతించింది. మన దేశ వృద్ధి , సంస్కరణల పథంపై అంతర్జాతీయంగా ఉన్న నమ్మకానికి మరొక నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో  పేర్కొన్నారు. భారతదేశంలోని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ పెట్టుబడిదారులకు అందిస్తున్న అపారమైన అవకాశాలను ఇది ప్రతిబింబిస్తోందని ఈ పెట్టుబడి ఇరు దేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

**NSD**

**----------------------**

**PM-SUBHASHITAM**

దృఢ నిశ్చయం, నిరంతర కృషి , సానుకూల ఆలోచనా విధానమే విజయానికి నిజమైన సూత్రాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సంకల్ప బలం ,సానుకూల ఆలోచనల శక్తితో వికసిత్ భారత్ సాకారానికి దేశ యువత పూర్తి అంకితభావంతో కృషి చేస్తున్నారని సామాజిక మద్యం వేదికగా పేర్కొన్నారు.

**NSD**

**----------------------**

**SHAH-ABVP**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానందుని ఆదర్శాలను అనుసరిస్తూ, ఈ సంస్థ విద్యార్థి శక్తిని సంఘటితం చేయడంలో , యువతలో దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని సామాజిక మాధ్యమాలలో పేర్కొన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటం , ఈశాన్య రాష్ట్రాలలో చొరబాట్ల సమస్య వంటి సందర్భాలలో, విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ యువతను దేశ నిర్మాణంలో అగ్రగామిగా నిలిచేలా చేసిందని హోంమంత్రి అన్నారు. దేశం ఎదుర్కొనే ప్రతి సవాలును ధీటుగా ఎదుర్కొంటూ, జాతీ ప్రయోజనాలే అన్నింటికంటే మిన్న అని భావించేలా రాబోయే తరాలను ఈ సంస్థ సప్పవర్తిగా నిలుస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------

**RAJNATH - VIDYARTHI PARISAD**

అఖిల భారత విద్యార్థి పరిషత్ స్థాపన దినోత్సవం సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. దేశమే సర్వోపరి అనే భావనతో, అఖిల భారత విద్యార్థి పరిషత్ గత కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులను దేశ సేవ, నాయకత్వం, సామాజిక బాధ్యత వైపు నడిపిస్తూ స్ఫూర్తినిస్తోందని తెలిపారు. భారతీయ సంస్కృతిని, జాతీయ ఐక్యతను, సామాజిక చైతన్యాన్ని బలోపేతం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించిందని, విద్యార్థుల సంక్షేమం, దేశ ప్రయోజనాల కోసం ఈ సంస్థ మరింత ఉత్సాహంతో తన ప్రయాణాన్ని ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**NSD**

-----------------------

**RAJNATH-AGRI CONCLAVE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం రైతుల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన అగ్రికల్చర్ లీడర్‌షిప్

కాన్క్లేవ్ 2026 ముగింపు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మద్దతు ధరల పెంపు, పిఎం-కిసాన్ సాయం, ఫసల్ బీమా యోజనా, వ్యవసాయ రుణాలు, ఎరువులపై సబ్సిడీల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం శ్రమిస్తోందని పేర్కొన్నారు.

సరిహద్దుల్లో సైనికుడు, పొలంలో రైతు ఇద్దరూ దేశ గౌరవాన్ని కాపాడే ఒకే జాతీయ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని చెప్పారు. నేటి యువత వ్యవసాయాన్ని నూతన కోణంలో చూడాలని, తమ ఆవిష్కరణలు, నైపుణ్యాల ద్వారా ఆధునిక, సమర్థవంతమైన, పర్యావరణహిత వ్యవసాయ రంగాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.

**NSD**

**-----------------------**

**NAGPUR-BRICS MEETING**

భారత అధ్యక్షతన 3వ బ్రిక్స్ రవాణా మంత్రుల సమావేశం ఈరోజు నుండి మహారాష్ట్రలోని నాగపూర్‌లో ప్రారంభం కానుంది. ఈ నెల 11, 12 తేదీలలో జరిగే ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొని రవాణా రంగం, మౌలిక సదుపాయాల సుస్థిరత , రవాణా సౌకర్యాలపై చర్చిస్తారు.సాంకేతిక ఆవిష్కరణలు, మెరుగైన అనుసంధానం ద్వారా సమగ్ర వృద్ధిని సాధించాలనే బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 11న జరిగే మంత్రుల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

**NSD**

**-----------------------**

**US-IRAN STRIKES**

అమెరికా ఇరాన్‌పై వైమానిక దాడులు జరిపింది. దీనికి ప్రతిచర్యగా ఇరాన్.. బహ్రెయిన్, కువైట్, ఖతార్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. హార్ముజ్ జలసంధిలో ఓడలపై ఇరాన్

ఇటీవల జరిపిన దాడులు కాల్పుల విరమణ ముగింపును సూచిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు జరిగాయి.

అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ - ఇరాన్ వ్యాప్తంగా దాదాపు 90 సైనిక స్థావరాలు, ఓడరేవులను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. హార్ముజ్ జలసంధిలో నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఈ దాడుల ముఖ్య ఉద్దేశమని అమెరికా పేర్కొంది.

మరోవైపు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ బహ్రెయిన్, కువైట్‌లపై జరిగిన దాడులకు బాధ్యత వహించింది. ఇరాన్ అణు విద్యుత్ ప్లాంట్ ఉన్న బుషెహర్, చబహార్, బందర్ అబ్బాస్ వంటి రేవు పట్టణాలలో పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది

**NSD**

**-----------------------**

**IMD-WEATHER**

ఈ రోజు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బిహార్, తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం , పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ **ఆరెంజ్ అలర్ట్** జారీ చేసింది. అలాగే కర్ణాటక, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, హర్యానా, చండీగఢ్ , ఢిల్లీలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. వీటితో పాటు హిమాచల్ ప్రదేశ్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, పంజాబ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ , ఉత్తరాఖండ్‌లలో కూడా ఈ రోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**-----------------------**

**CRICKET-T20I-INDIA**

ఐదు T20 మ్యాచ్‌ల పురుషుల క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు రాత్రి బ్రిస్టల్‌లో జరిగే నాలుగో మ్యాచ్ లో భారత జట్టుస, ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం భారత్ సిరీస్‌లో 0-2తో వెనుకబడి ఉన్నందున, సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిందే.

**NSD**

**----------------------**

**SHUKLA:: AARTI MP-II**
**9.07.2026**

**FUR. REV. PM - AUSTRALIA VISIT**

Prime Minister Modi and his counterpart Albanese addressed the high-profile India-Australia CEO Forum and Economic Roadmap Business Reception in Melbourne today.

Addressing the business reception, Prime Minister Modi said the India-Australia partnership has entered a transformative, high-tech era. He outlined a visionary roadmap to accelerate bilateral trade toward its monumental 100 billion US Dollars target by 2030, emphasizing a structural transition to high-value, future-ready commerce.

The Prime Minister emphasized that amidst global supply chain disruptions, India and Australia stand together as natural, trusted anchors of stability. He invited deep commercial collaboration across future-ready frontiers, highlighting India’s ambitious target of achieving 500 GW of renewable energy capacity by 2030 and net-zero emissions by 2070 and its newly opened private nuclear sector with a target of achieving 100 GW of nuclear power capacity by 2047, backed by Australia’s massive uranium reserves.

Turning to core industries, the Prime Minister spotlighted India’s unprecedented infrastructure expansion-currently constructing 34 kilometers of national highways and over 1 kilometer of railway tracks daily-positioning the country as an ideal, secure destination for long-term Australian pension fund capital. As the world's second-largest crude steel producer, India is also primed to co-develop low-carbon aluminium and green iron to build highly resilient, sustainable supply chains. In the high-tech space, backed by a USD

10 billion government incentive program, he advocated for co-creating global solutions in semiconductors, artificial intelligence, quantum computing, data centers, and digital public infrastructure. On human capital, he celebrated the establishment of Australian university campuses in GIFT City, urging corporate leaders to structurally convert student mobility into a lifelong talent partnership.

Crucially, the Prime Minister suggested a decentralized approach to economic diplomacy, urging corporate leaders to bypass capital-centric focus and instead forge direct, state-to-state alliances. By linking Western Australia’s critical minerals with Gujarat’s manufacturing, and Victoria’s innovation hubs with Karnataka's tech ecosystem, this strategic roadmap transforms high-level diplomatic trust into localized, enduring engines of prosperity.

Speaking at the forum, Australian Prime Minister Anthony Albanese celebrated the historic transformation of the Australia-India alliance from parallel journeys into a deeply integrated, future-ready partnership. He highlighted that India is securely on track to become the world's third-largest economy.

Albanese outlined major milestones driving this strategic roadmap, including AustralianSuper’s additional 500 million AUD commitment to India's National Investment and Infrastructure Fund. Educational cooperation has reached unprecedented heights, expanding beyond GIFT City campuses to embrace massive resource investments by Monash University to fund exchange programs and critical scholarships. Furthermore, industrial synergy is actively taking shape through the landmark Perdaman Project Ceres urea plant, which seamlessly pairs advanced Indian machinery with Australian resources to secure global agricultural supply chains. Ultimately, Albanese emphasized that the true custodians of this dynamic partnership remain the vibrant, one-million-strong diaspora bridging both nations.

V/C- Suhas R:

***The India Australia CEO forum marked a decisive shift from parallel diplomatic tracks to an integrated, future-proof economic engine. Prime Minister Modi signaled a new era of decentralized economic diplomacy, calling for direct, state-to-state corridors that link Australia's raw resources directly with India's massive***

***clean energy, chip manufacturing, and digital infrastructure pipelines. Echoing this vision, Prime Minister Albanese mapped out massive capital commitments-anchored by AustralianSuper's multi-million-dollar investments, unprecedented higher education partnerships, and landmark industrial projects like the Perdaman plant. Together, both leaders made it clear that while policy sets the runway, it is the direct synergy of our corporate titans and the unstoppable aspiration of the one-million-strong diaspora that will pilot this relationship to its one-hundred-billion-dollar target. Suhas Ram, Akashvani News, Melbourne***

**Suhas Ram, Akashvani News, Melbourne, MAIL, 0742 HRS**

**SHAILESH DP-II**

**09.07.2026**

**AUS- INDIA JOINT DECLARATION(EARLY )**

India and Australia today reaffirmed that defence and security cooperation is a cornerstone of the partnership in an increasingly complex strategic environment. Prime Minister Narendra Modi and Australian Prime Minister Anthony Albanese announced the Joint Declaration on Defence and Security Cooperation, reflecting a step change in the depth and ambition of the bilateral defence and security relationship, and contribution to regional strength and security. In the declaration, both the leaders agreed to enhance maritime cooperation through the India-Australia Maritime Security Collaboration Roadmap. Through this, India and Australia reaffirm their shared commitment to a peaceful and prosperous Indo-Pacific recognising that effective maritime cooperation is essential to regional security. Addressing after the joint declaration, Prime Minister Modi underscored the centrality of maritime cooperation to their shared vision for a peaceful, stable and prosperous Indo Pacific.

**BYTE-MODI**

**<><><>**

**NEELAM/MEA/1056 HRS**

**SHAILESH DP-1**

**09.07.2026**

**RAJNATH - VIDYARTHI PARISAD**

Union Defence Minister Rajnath Singh has congratulated all the

students of Akhil Bharatiya Vidyarthi Parishad on its Foundation Day. He said, with the spirit of Nation First, Akhil Bharatiya Vidyarthi Parishad has been inspiring students towards national service, leadership, and social responsibility for several decades. In a social media post, Mr Singh said that this organization has played a crucial role in strengthening nationalist ideas, Indian culture, national unity, and social consciousness. The Minister expressed confidence that this organization will continue to advance its glorious journey for student welfare and national interest with renewed energy and enthusiasm.

**<><>DIPENDRA/1105**

**SHAILESH DP-II**

**09.07.2026**

**US-IRAN STRIKES**

The United States launched new airstrikes against Iran this morning. Tehran responded by targeting Bahrain, Kuwait and Qatar, escalating crossfire that again threatened an interim deal aimed at ending the war in the Persian Gulf. The strikes came hours after US President Donald Trump said recent Iranian attacks on ships in the Strait of Hormuz had signalled the end of the fragile ceasefire. The US struck a range of military sites and port facilities early yesterday. The attacks followed Iran's targeting of several merchant vessels off the coast of Oman, which triggered an Iranian response. Today's attacks appeared to be larger on both sides. Sirens sounded at least twice in Bahrain, home to the US Navy's 5th Fleet headquarters. There was no immediate word on damage in Bahrain, Kuwait or Qatar. Kuwait's military said it was actively intercepting incoming drones and missiles. Iran's Revolutionary Guard claimed responsibility for attacks on Bahrain and Kuwait.

The US military's Central Command said it struck about 90 targets across Iran. It also released black-and-white footage showing what appeared to be attacks on an airport runway and missile launchers. The US said the strikes were intended to “further degrade” Iran's ability “to threaten freedom of navigation” in the Strait of Hormuz.

Iranian state media reported explosions in several locations, including Bushehr, home to Iran's nuclear power plant complex, and the southern port cities of Chabahar, Konarak, Bandar Abbas and Sirik. In Iranshahr,

authorities said a strike killed a firefighter at an airport.

**<><><>NEELAM/PTI/1126 HRS**

**SHAILESH::SWATI DP-I**
**09.07.2026**
**NAGPUR-BRICS MEETING**

The 3rd BRICS Transport Ministers Meeting under India's BRICS Chairship will begin at Nagpur in Maharashtra from today. The meeting will bring together Ministers and Senior Officials from BRICS member countries to deliberate on key priorities in the transport sector, sustainability in infrastructure and mobility at the 3rd BRICS Transport Ministers' Meeting which is being arranged on 11th and 12th of this month in city of Nagpur.

The meeting is being convened under India's BRICS Chairship theme: "Building for Resilience, Innovation, Cooperation and Sustainability (BRICS)", which reflects the shared commitment of BRICS nations to drive inclusive growth through technological innovation and enhanced connectivity.

Union Transport Minister Nitin Gadkari will chair the BRICS Transport Ministers' meeting on 11th of this month which will see the participation from Ministers of other member countries. The opening session of Transport Working group including the senior officials from BRICS countries has started today.

Following the first two pivotal meetings of the Transport Working Group hosted by Russia and Brazil, this third iteration aims to deepen international transport cooperation.

Over the two days, senior officials will review the progress of transport cooperation achieved since the Russian and Brazilian Chairships, exchange international best practices and deliberate on emerging areas of collaboration, including Sustainable Aviation Fuel (SAF), urban mobility, multi-modal transport, resilient logistics' supply chains, decarbonisation and the adoption of expanding AI-based technologies.

**<<>>DHANANJAY WANKHEDE/NAGPUR/MAIL/0957**

**SHUKLA MP-1**
**09.07.2026**

**VP-ODISHA**

Vice President C P Radhakrishnan will be visiting Bhubaneswar, Odisha today. During the visit, the Vice President will attend the National Launch Programme for the issuance of Letters of Authorisation for Sustainable Harnessing of Fisheries in the High Seas at the Odisha University of Agriculture and Technology, Bhubaneswar. On the occasion, Mr Radhakrishnan will also launch the Odisha Deep Sea Fishing Mission Document. Later, the Vice President will attend the 15th Graduation Ceremony of the National Institute of Science Education and Research, Khordha Bhubaneswar.

**SAKLEN/0740**

**SHUKLA** **MP-1**
**09.07.2026**

**PM-SUBHASHITAM**

Prime Minister Narendra Modi has said that firm conviction, continuous effort and positive thinking are the true keys to success. Sharing a Sanskrit Subhashitam on social media, Mr Modi highlighted the power of determination and positive thinking. He said that guided by these qualities, the youth of the country are working with complete dedication towards the realization of a Viksit Bharat.

**SAKLEN/0754**

**SHUKLA** **DP-1**
**09.07.2026**

**PM-INVESTMENT**
India welcomed the five hundred million Australian dollar investment from AustralianSuper, announced by their Chief Executive Officer, Paul Schroder this morning in Melbourne. In a social media post, Prime Minister Narendra Modi said that this is another glimpse of the global confidence in India's growth and reform trajectory. He added it also reflects the immense opportunities that India's dynamic economy offers to global investors.

**SHUKLA** **DP-1**
**09.07.2026**

**SHAH-ABVP**

Union Home Minister Amit Shah has greeted all workers of the Akhil Bharatiya Vidyarthi Parishad on its Foundation Day. In a social media post, Mr Shah said that, following the ideals of Swami Vivekananda, the organisation has been carrying out the task of organising student power and instilling the spirit of patriotism among the youth.

The Home Minister said that whether it was the struggle against the the Emergency or the issue of infiltration in the Northeast, the Vidyarthi Parishad has always inspired young people to play a leading role in nation-building. He expressed confidence that the organisation will continue to stand firm in the face of every challenge before the country and motivate the younger generation to keep national interest above all.

**SAKLEN/0915 HRS**

**SHUKLA** **MP-1**
**09.07.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, East Rajasthan, Madhya Pradesh, Sub Himalayan West Bengal, Sikkim and West Uttar Pradesh during the day. The weather agency has also predicted heavy rainfall conditions over Coastal Karnataka, East Uttar Pradesh, Gangetic West Bengal, Gujarat, Haryana, Chandigarh and Delhi for the day. Similar weather conditions are predicted over Himachal Pradesh, Kerala, Mahe, Konkan, Goa, Madhya, Maharashtra, Nagaland, Manipur, Mizoram, Tripura, Punjab, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Uttarakhand today.

Meanwhile, moderate rainfall lashed several parts of the national capital this morning, bringing fresh weather and much-needed relief to residents. The IMD predicted cloudy sky with a spell of very light to light rain at many places with moderate rain at isolated places in the city during the day.

**SAKLEN/0702**